క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



చెక్కు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దుద్యాల్: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఆలేడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం గ్రామానికి చెందిన గొల్ల చెన్నయ్యకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కు రూ.31 వేలు అందించారు. ఈ సందరర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..పేదలకు మెరుగైన వైద్య చికిత్స కోసం ఈ నిధి అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటేశ్ గ్రామస్థులు సాయప్ప, కృష్ణ, రాములు, మల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం



అవగాహన కల్పిస్తున్న సాధన సంస్థ కో ఆర్డినేటర్ నర్సింలు

అనంతగిరి: బాల్యవివాహాల నిర్మూలనలో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం తప్పనిసరని సాధన స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ నర్సింలు అన్నారు. బుధవారం వికారాబాద్ మండలంలో పులుసుమామిడి సమీపంలోని పార్వతి పరమేశ్వరుల గుట్ట ఆలయంలో అక్షయ తృతీయ సందర్భంగా బాల్యవివాహాలు చేయొద్దని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గంగాధర్, సాధన సంస్థ కోఆర్డినేటర్ నర్సింలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్‌తో ఇబ్బందులు
భయాందోళనలో స్థానికులు
పట్టించుకోని అధికారులు



కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్

నవాబుపేట: విద్యుత్ అధికారుల నిర్లక్షంతో ప్రజలు భయాందోళనతో కాలం గడుపుతున్నారు. కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రోడ్డుకు అతి సమీపంలో ఉండటం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ని ఏర్పాటు చేశారు. వికారాబాద్ శంకర్‌పల్లికి వెళ్లే ప్రధాన రోడ్డుకు అతి సమీపంలో ఏర్పాటు చేశారు. అది నిత్యం బిజీగా ఉండే రద్దీ ప్రదేశం. దీంతో జరగరానిదేదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని పట్టించుకునే వారు కరువయ్యారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయడం మాత్రం మరిచారు. రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్‌తో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాంగ్రెస్‌తోనే తండాల అభివృద్ధి



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న నాయకులు

దుద్యాల్: కాంగ్రెస్‌తోనే తండాల అభివృద్ధి సాధ్యమని మండల అధ్యక్షుడు అవుటి శేఖర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామ పరిధిలోని నన్యానాయక్ తండాలో రూ. 2.5 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలు, పల్లెలు, పట్టణాలు, గూడెంలు సంక్షేమంలో దూసుకుపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు వెంకటయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు సునితా బాయి, నాయకులు రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పదిలో ప్రభుత్వ పాఠశాలల హవా

విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధించాయి. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముందువరుసలో నిలిచాయి. కేజీబీవీ, తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూర్బా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. అబ్బాయిల కంటే అమ్మాయిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఎంఈఓలు, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

బాలికలే ముందంజ

మోమిన్‌పేట: మండల పరిధిలోని 11ఉన్నత, ఒక కేజీబీవీ పాఠశాలలో పదోతరగతిలో 73శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 323మంది పరీక్షకు హాజరు కాగా 236 ఉత్తీర్ణులయ్యారు. బాలురు 155మంది పరీక్షలకు హాజరు కాగా 92మంది పాసైయ్యారు. బాలికలు 168మందికి 144 మంది ఉత్తీర్ణులయ్యారు. దీంతో బాలుర కంటే బాలికలు ముందంజలో ఉన్నారు. ఏన్కతల ఉన్నత పాఠశాలకు చెందిన పి. హారిక 512మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మోమిన్‌పేట బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన సుహన ఫాతిమా 510, మేకవనంపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన అభియ దానిన్ 502 మార్కులు సాధించి మండలంలో రెండోవ, మూడోవ స్థానంలో నిలిచారు.



పి. హారిక (512) | సుహన ఫాతిమా (510) | అభియ ధానిన్ (502)

దౌల్తాబాద్‌లో ఉత్తమ ఫలితాలు

దౌల్తాబాద్: దౌల్తాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 94మంది పరీక్షలు రాయగా 84 మంది ఉత్తీర్ణులయ్యారు. చల్లాపూర్ పాఠశాలలో 46మందికి గాను 41మంది, బాలంపేట పాఠశాలలో 49మంది రాయగా 45, గోకఫసల్‌వాద్‌లో 51మంది రాయగా 45, బిచ్చాల పాఠశాలలో 16మంది రాయగా 12మంది, చంద్రకల్ పాఠశాలలో 13మంది రాయగా 9మంది, కేజీబీవీలో 42మంది రాయగా 33మంది పాసయ్యారు. అయితే గోకఫసల్‌వాద్ ఉన్నత పాఠశాలకు చెందిన నందిని 506 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. చల్లాపూర్ పాఠశాలకు చెందిన వరప్రసాద్ 499 మార్కులతో రెండో టాపర్‌గా, బిచ్చాల పాఠశాలకు చెందిన శ్రీనివాస్ 498మార్కులతో మూడవ టాపర్‌గా నిలిచారు.



నందిని (506)



రాహుల్ (569) | విజయలక్ష్మి (522)



కొడంగల్ : విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సత్తా చాటిన విద్యార్థులు

కొడంగల్: మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఎమ్‌జేపీ, కస్తూర్బా, ఎస్టీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రయివేటు కాలేజీలకు దీటుగా మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచారు. ఎస్టీ గురుకులానికి చెందిన రాహుల్ 569, ఎమ్‌జేపీకి చెందిన రాఘవేందర్‌రెడ్డి 557, జెడ్పీహెచ్ఎస్ రుద్రారానికి చెందిన రాహుల్ 525, కొడంగల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన అశ్విని 523, కొడంగల్ కస్తూర్బాకు చెందిన విజయలక్ష్మికి 522, కొడంగల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన అశోక్ 497 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.



అశోక్ (497) | కుర్వ ప్రశాంత్ (477) | రాఘవేందర్‌రెడ్డి (557) | అనూష (515)

పదిలో మెరిసిన విద్యార్థులు

దోమ: మండల వ్యాప్తంగా 448 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 344 మంది పాసయ్యారని, 104 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని మండల విద్యాధికారి వెంకట్ తెలిపారు. మొత్తంగా 76.78 శాతం ఫలితాలు వచ్చాయని తెలిపారు. అత్యధికంగా బడేంపల్లి పాఠశాల 93.01శాతంతో మండలంలో మొదటి స్థానంలో నిలిచిందని, దిర్సంపల్లి పాఠశాల 57.06శాతంతో చివరి స్థానంలో నిలించిందన్నారు. దోమ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని కె.సంధ్య 600 మార్కులకు గాను 531 సాధించి మొదటి స్థానంలో నిలవగా, దాదాపూర్ పాఠశాలలో నిమ్మలి అనిత 520 మార్కులతో రెండవ స్థానంలో నిలిచిందన్నారు. అదే పాఠశాలకు చెందిన కె.వైష్ణవికి 519 మార్కులతో మూడవ స్థానం దక్కించుకుంది.



కె.సంధ్య (531) | నిమ్మలి అనిత (520) | కె.వైష్ణవి (519)

బషీరాబాద్‌లో బాలికలదే పైచేయి..

బషీరాబాద్: ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో 422 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే అందులో 254 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 216 మందికి గాను 144 మంది, బాలురు 206 పరీక్ష రాస్తే 110 మంది పాస్ అయ్యారు. మోడల్ పాఠశాల 95.31 శాతం ఉత్తీర్ణత సాధించగా, జీవన్గీ 16.67 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానానికి పడిపోయింది. మండల టాపర్‌గా భావన(549), సలేహా 533తో రెండవ స్థానం, కేజీబీవీకి చెందిన నవనీత 513 మార్కులతో 3వ స్థానంలో నిలిచారు.



పి. భావన (549) | సలేహా (533) | నవనీత (513)

కుల్కచర్లలో విద్యార్థుల ప్రతిభ

కుల్కచర్ల: బండవెల్కిచర్ల గురుకుల పాఠశాలకు చెందిన ఈశ్వర్ 553 మార్కులు సాధించగా విష్ణువర్దన్ 518మార్కులు సాధించాడు. చౌడాపూర్ మండలం మరికల్ జెడ్పీ పాఠశాలకు చెందిన విష్ణుమోహనచారి 523, చాకల్‌పల్లి పాఠశాలకు చెందిన అనుపమ 517, అనూష 503 మార్కులను సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు.



ఈశ్వర్ (553) | విష్ణువర్దన్ (518) | విష్ణుమోహనచారి (523) | అనుపమ (517)

ధారూరులో 79.79 శాతం

ధారూరు: ధారూరు మండలంలోని 9 ఉన్నత పాఠశాలల్లో 292 మంది విద్యార్థుల్లో 233 మంది ఉతీర్ణులై 79.79 శాతం పాసైయ్యారు. నాగారం ఉన్నత పాఠశాల విద్యార్థిని వైష్ణవి 523 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. రెండు, మూడు స్థానాల్లో కుక్కింద ఉన్నత పాఠశాలకు చెందిన లావణ్య 520, హర్షవర్ధన్ 513 మార్కులు సాధించారు. నాగసమందర్ ఉన్నత పాఠశాలలో 16 మంది పరీక్షలు రాయగా 15 మంది ఉత్రీర్ణులై 93.75 శాతం సాధించి మొదటి స్థానంలో నిలిచారు. కేరెళ్లి పాఠశాలలో 11 మంది ఉత్తీర్ణత సాధించారు. గతంకంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణత 39.79 శాతం పెరిగిందని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.



వైష్ణవి (523) | లావణ్య (520) | హర్షవర్ధన్ (513)

రాస్నం పాఠశాలలో నూరు శాతం

యాలాల: యాలాల మండలంలో 77.63 ఉత్తీర్ణత సాధించారు. 626 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 486 మంది ఉత్తీర్ణత సాధించారు. రాస్నం ఉన్నత పాఠశాలతో పాటు ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. మండల టాపర్లుగా అగ్గనూరు ఉన్నత పాఠశాలకు చెందిన చైతన్య(526), పూజ(505) నిలిచారు.



చైతన్య (526) | పూజ (505)

కేజీబీవీలో వంద శాతం

దుద్యాల్: 10వ తరగతి ఫలితాల్లో మండల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. మండల టాపర్లుగా విద్యార్థినులే ముందున్నారు. మొదటి ర్యాంకు టి. శివాణి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హకీంపేట్), రెండవ ర్యాంకు ఏ. దివ్య (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుద్యాల్), తృతీయ ర్యాంకు డి. శిరీష (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హకీంపేట్). మండల పరిధిలో చెట్టుపల్లి తండాలోని కేజీబీవీ పాఠశాలలో 100శాతం ఫలితాలు సాధించడం గమనార్హం. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంఈవో విజయరామా రావు, తల్లిదండ్రులు, మండల వాసులు అభినందించారు.



టి. శివాణి | ఏ. దివ్య | డి. శిరీష

నిరాశపరిచిన ఫలితాలు

తాండూరు రూరల్: పది ఫలితాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు నిరాశకు గురయ్యారు. బెల్కటూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 17 మంది విద్యార్థులకు 10 మంది ఉత్తీర్ణత సాధించారు. మల్కాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 55 మంది విద్యార్థులకు గాను 33 మంది, జినుగుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో 31 మంది విద్యార్థులకు 8 మంది, చెంగోల్ పాఠశాల్లో 73 మంది విద్యార్థులకు గాను 45 మంది, కరన్‌కోట్‌లో 71 మంది విద్యార్థులకు గాను 48 మంది ఉత్తీర్ణులయ్యారు. కేజీబీవీ హాస్టల్లో 50 మంది విద్యార్థినులకు 43 మంది, తెలంగాణ మోడల్ స్కూల్లో 94 మంది విద్యార్థులకు గాను 84 మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాలకు చెందిన అక్షితకు 503 మార్కులు, శ్రీజకు 501 మార్కులు వచ్చినట్టు ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

అనంతగిరి: వికారాబాద్‌లోని సంఘం లక్ష్మిబాయి బాలికల గురుకుల పాఠశాల అమ్మాయిలు సత్తాచాటారు. పాఠశాల నుంచి మొత్తం 75 మంది పరీక్షలు రాయగా 75మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. అత్యధికంగా డి. హరిణి 573 మార్కులు సాధించి టాపర్‌గా నిలవగా, కీర్తన 569, ప్రశాంతి 566 మార్కులతో పాటు పలువురు విద్యార్థులు 500 పైచిలుకు మార్కులు సాధించారని ఆయన తెలిపారు.

కొత్తగడి గురుకులంలో..

వికారాబాద్‌లోని కొత్తగడి టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాలలో 84.81 శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ సాయిలతా తెలిపారు. పరీక్షకు మొత్తం 79 మంది హాజరవ్వగా 67 మంది ఉత్తీర్ణులయ్యారు. అత్యధికంగా సారిక 562, సంజన 562 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని ఆమె తెలిపారు.

టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలురలో..

వికారాబాద్ అనంతగిరిపల్లి టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలుర గురుకులంలో 73.24శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మొత్తం 71మంది పరీక్ష రాయగా 54 మంది పాసయ్యారని పేర్కొన్నారు.

మైనార్టీ గురుకుల బాలికలలో...

వికారాబాద్‌లోని శివారెడ్డిపేట తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో 94.87శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. మొత్తం 39మందికి గాను 37 మంది ఉత్తీర్ణులయ్యారు. అత్యధికంగా దరక్ష తమన్న 565 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది.

మైనార్టీ గురుకుల బాలురలో..

వికారాబాద్ శివారెడ్డిపేటలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో 94.59శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ ప్రకాశ్ తెలిపారు. 37మందికి గాను 35మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అత్యధికంగా యండీ నదీమ్ 555 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని ఆయన తెలిపారు.

కేజీబీవీలో....

వికారాబాద్ కేజీబీవీలో 86శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు. మొత్తం 50మంది విద్యార్థినులు పరీక్ష రాయగా 43మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. వీరిలో టి.స్పందనకు 527మార్కులతో టాపర్‌గా నిలిచిందని తెలిపారు.



హరిణి (573) | కీర్తన (569)



ప్రశాంతి (566) | సారిక (562) | సంజన (562) | దరక్ష తమన్న (565) | యండీ నదీమ్ (555) | స్పందన (527)

తాండూరులో బాలికలే ముందు

తాండూరు టౌన్: తాండూరు శివారులోని తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థిని సాత్విక 600 మార్కులకు గాను 561 సాధించి తాండూరు పరిధిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇదే గురుకులానికి చెందిన ప్రనిధి రెడ్డి 558, శివరంజని 558, అమూల్య 558, గీత 555 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో సాయిపూర్ నంబర్ వన్ పాఠశాల విద్యార్థిని సాదియా ఖాటూన్ 535, శ్రీనిధి 510, భానుప్రసాద్ 509 మార్కులు సాధించారు. ప్రభుత్వ నంబర్ టు (తె.మీ) పాఠశాల విద్యార్థిని మహేశ్వరి 509 మార్కులు, ప్రభుత్వ బాలికల పాఠశాల (ఉ.మీ) విద్యార్థిని అఫియా భాను 502 సాధించి స్కూల్ టాపర్లుగా నిలిచారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల, గురుకుల పాఠశాలలో మొత్తం 546 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 372 మంది ఉత్తీర్ణులయ్యారు. అత్యధికంగా తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు 94 శాతం మంది ఉత్తీర్ణులు కాగా, అత్యల్పంగా ఇందిరానగర్ ప్రభుత్వ ఉర్దూ మీడియం విద్యార్థులు 38 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.

చిరుద్యోగి కూతురు టాపర్

తాండూరు టౌన్: పది ఫలితాల్లో తాండూరు పట్టణ శివారులోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని సాత్విక 600 మార్కులకు గాను 561 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. వరంగల్‌కు చెందిన సాత్విక కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తండ్రి ఓ ప్రైవేటు కంపెనీలో టైపిస్ట్‌గా పనిచేస్తున్నారు. గురుకులంలో టీచర్లు ఎంతో శ్రద్ధగా చదివించారని, భవిష్యత్‌లో సైతం పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు సాత్విక తెలిపింది.



సాత్విక (561) | ప్రనిధి రెడ్డి (558)



శివరంజని (558) | అమూల్య (558) | గీత (555) | సాదియా ఖాటూన్ (535) | శ్రీనిధి (510) | భానుప్రసాద్ (509)

మోడల్ స్కూల్ విద్యార్థుల సత్తా

పరిగి: మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. 6 గురుకులాల్లో మొత్తం 89శాతంపైగానే విద్యార్థులు పాసయ్యారు. మోడల్ స్కూల్ విద్యార్థిని హారిక 565 మార్కులు, నవ్యశ్రీకి 554 మార్కులు, అనుశ్రీకి 521 మార్కులు, చిట్యాల ఉన్నత పాఠశాల విద్యార్థి వైష్ణవికి 539 మార్కులు, పట్టణ కేంద్రంలోని నంబర్ 1 ఉన్నత పాఠశాల విద్యార్థి 505 మార్కులు సాధించారు.



హారిక (565) | నవ్యశ్రీ (554) | అనుశ్రీ (521)

నవాబుపేటలో 68 శాతం

నవాబుపేట: మండలంలో 11 ఉన్నత పాఠశాలలో 352 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 251 పాస్ అయ్యారు. కేజీబీవీ పాఠశాలలో 53 మంది రాయగా 36మంది పాస్ అయ్యారు. ఆదర్శ పాఠశాలలో 66కు 37మంది, మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో 66 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 60 మంది విద్యార్థులు పాసయ్యారు. మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో కార్తీక్ 600 మార్కులకు గాను 580 సాధించాడు.



కార్తీక్ (580) | మణిదీప్ రెడ్డి (553)

మర్పల్లిలో 76 శాతం ఉత్తీర్ణత

మర్పల్లి: ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు 76 శాతంతో ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి అంజిలయ్య తెలిపాడు. మోడల్ స్కూల్ విద్యార్థిని జీ. శ్రీవాణిఅమూల్యా 527 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిందని, పట్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సర్యా 511 మార్కులతో సెకండ్ టాపర్‌గా నిలిచిందని ఎంఈఓ తెలిపాడు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కొంత మేరకు మెరుగైన ఫలితాలు వచ్చాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశాడు.



శ్రీవాణి అమూల్యా (527) | సర్యా (511)